ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 16 సెప్టెంబరు, 2025 | పేజీలు : 06


## యూరియా కోసం రైతుల రాస్తారోకో



**ప్రజాపక్షం/నూతనకల్ :** రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతూ రైతులు మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. అరకొరగా వస్తున్న యూరియాను దక్కించుకునేందుకు రైతులు తెల్లవారుజాము నుండే సొసైటీ ఎదుట క్యూలైన్‌లు కట్టి బారులు తీరారు. రైతులు రాస్తారోకో చేయడంతో రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు నిలిచిపోగా తహశీల్దార్ శ్రీనివాస రావు, ఇంచార్జి ఏఓ మల్లారెడ్డిలు ప్రతి రైతుకు టోకెన్లు ఇచ్చి యూరియాను ఇస్తామని చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

# యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించొద్దు

### శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### ఎమ్మెల్యే గన్మెన్ యూరియాను పక్కదారి పట్టించినట్లు వస్తున్న ప్రచారంలో నిజం లేదు : ఎంపి రఘువీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ:** యూరియాపై బిఆర్ఎస్ నాయకులు శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌సి కేతావత్ శంకర్ నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్‌మెన్ యూరియాను పక్కదారి పట్టించినట్లు వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు.యూరియాను ఎలాంటి బ్లాక్ మార్కెట్కు తరలించలేదని వివరించారు.కుక్కడం రైతులకు అవసరం ఉంటే అక్కడికి ఎక్కువగా పంపించడం జరిగిందని వాస్తవాలు తెలుసుకోకుండా కెటిఆర్ కూడా దీనిపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చైనాతో గతంలో దెబ్బతిన్న సంబంధాల వల్ల యూరియా పంపిణీలో ఆలస్యం జరిగిందని ప్రస్తుతం సంబంధాలు మెరుగుపడటం వలన యూరియా భారత్‌కు కావాల్సినంత దిగుమతి అవుతుందని స్పష్టత ఇచ్చారు.గత 15 రోజుల క్రితం జిల్లాలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయం వాస్తవమేనని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని స్పష్టం చేశారు. జిల్లాలో 5.68 లక్షల ఎకరాలలో పత్తి, 5.38 లక్షల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో కంటే ఎక్కువగానే సాగు విస్తీర్ణం పెరిగిందని వెల్లడించారు.గత సంవత్సరం జిల్లాలో 57 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయగా, ఈసారి ఇప్పటివరకు 61 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మాజీ జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, వంగాల అనిల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గాదరి రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావుతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో రేపు, ఎల్లుండి స్టాఫ్ మీటింగ్ పెట్టాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్‌ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేకుండా పూర్తి చేయాలన్నారు. కాగా ప్రజావాణిలో మొత్తం 41 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. డిఆర్‌డిఓ పిడి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, డిఈఓ అశోక్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** జిల్లా నార్కట్ పల్లి మండలం పరిధిలో గల మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించనున్న 4వ స్నాతకోత్సవ కార్యక్రమం కు ఛాన్సెలర్ హోదాలో విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ లు పుష్ప గుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం రాష్ట్ర గవర్నర్ స్వీకరించారు. ఈ కార్యక్రమం లో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్, రిజిస్ట్రార్ ఆల్వాల రవి తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో ఎదగాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వినూత్నంగా ఆలోచించి ఇంజనీర్లకు ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని సమాజానికి ప్రజలకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని విజ్ఞాన యూనివర్సిటీ డైరెక్టర్ ఎం.సుబ్బారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారనీ తెలిపారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచననలను స్టార్టప్పానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. భారతీయ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. ఇరిగేషన్ బ్లాక్ సిస్టమ్ అనే నూతన విధానాలను తీసుకువచ్చి వ్యర్థమైన నీటిని నిల్వచేసి తిరిగి ఉపయోగించే విధంగా విశ్వేశ్వరయ్య కృషి చేసారని కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య. దేశాభివృద్ధికి వేసిన బాటలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులని భావి భారత ఇంజనీర్లకు స్ఫూర్తి ప్రదాత అని హితబోధ చేశారు. దేశంలోని అతి ముఖ్యమైన ప్రాజెక్టులు జలాశయాలు నిర్మాణంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు.ఆయన జన్మదినాన్ని మనదేశంతో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈరోజును ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు. ఇంజనీర్స్‌డేను పురస్కరించుకుని వర్సిటీలో ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల వినూత్న ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు, క్విజ్ పోటీలు ఆకట్టుకున్నాయి. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల మల్సూర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది



**ప్రజాపక్షం/మోతె :** ఉప్పల మల్సూర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించి మాట్లాడారు. ఉప్పల మల్సూర్ విగ్రహాన్ని సూర్యాపేట నల్లాలబావి చౌరస్తాలో నిలబెట్టి తీరుతామన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అన్ని వారి కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తీరుతామన్నారు. ఉప్పల మల్సూర్ ఆశయ సాధనలను ఎప్పటికి మరువకుండా కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గురువారెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, నందిగామ కృష్ణారెడ్డి, పందిలపల్లి పుల్లారావు, మామిడి వెంకటేశ్వర్లు, బొర్రా మధుసూదన్, పులి ఈదయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ మండల అధ్యక్షుడిగా రమేష్‌నాయక్

**ప్రజాపక్షం/డిండి:** సమాచార హక్కు ప్రచార్ సమితి (ఆర్టిఐ) డిండి మండల అధ్యక్షులుగా ఇస్లావత్ రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజునాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. రమేష్‌నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు ప్రచార్ సమితి విభాగంలో నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమాచార చట్టంపై అందరికి అవగాహన కల్పిస్తానని తె లిపారు. ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సరికొండ జనార్ధన్‌రాజ్,పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలంలోని చెరుకుపల్లి రైతు వేదికలో సోమవారం మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు జరిగే 3 రోజుల శిక్షణ తరగతులను సిడిపివో చంద్రకళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోషణ భీ, పడాయి భీ ప్రోగ్రాంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు సిడిపివో తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు గ్రామాలలో ఉన్నా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలులోప పోషణకు గురికాకుండా, గర్భిణీ, బాలింతలకు ఒకపూట సంపూర్ణ భోజనం అందిస్తూ వారికి తగు సూచనలిచ్చారు.సూపర్‌వైజర్లు రేణుక, రమణ, సుశీల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :**సిపిఐ నాయకులు ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ తండ్రి సామల బాలయ్య (74) అ నారోగ్యంతో ఈ నెల 7న మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రగతినగర్‌లోని శోభన్ బాబు ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, గనబోయిన వెంకటేష్, ఏమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గుర్రాల శీను, బిసుకుంట్ల సత్యనారాయణ, ఉపేందర్ చారి, మంద బాబు, ఖలీల్, గుర్రాల శీను, బెండ శ్రీకాంత్, లయిక్ అహ్మద్, సలావుద్దిన్, జియా, రాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు పేన్షన్లు పెంచాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు :** కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పేన్షన్లు పెంచుతామని చేప్పి 2 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదని ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇంచార్జిలు బిర్రు మహేందర్ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగలు ఆరోపించారు. వారు సోమవారం మోటకొండూరు తహసిల్దార్ కార్యాలయంలో మహా ధర్నా నిర్వహించి వివిద డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ నాగదివ్యకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ విషయంలో మోసం చేసిందని, ఓటు బ్యాంకుగా కాకుండా మానవతా దృకృధంతో చూడాలని లేనిచో మం దకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ, గోసంగి పరమేశ మాదిగ, గంధమల్ల మధు మాదిగ, చిటికెల ఉప్పలయ్య మాదిగ, గంధమల శ్రీను మాదిగ, గంధమల పాండు, బొడ్డుపల్లి వెంకన్న, విహెచ్‌పీఎస్ నాయకులు ఎండి ఉస్మాన్, గంజి సత్తిరెడ్డి, రాములు, ధనమ్మ, హంసయ్య, ఐల శంకర్, పానుగంటి నరసింహ, సకినాల రవి, ఆడెపు బిక్షపతి, పాల్గోన్నారు.

## జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని తొలగించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్తులు తెలిపారు. జంతు జనన కేంద్రాన్ని తొలగించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామస్థులు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, గ్రామస్తులు మాట్లాడుతూ జంతు జనన నియంత్రణ కేంద్రంలో ఎక్కడి నుంచో వీధికుక్కలను తీసుకువచ్చి ఆపరేషన్లు నిర్వహించి వాటికి సంబంధించిన వ్యర్థాలను పడివేస్తున్నారాయని అన్నారు. ఆపరేషన్ నిర్వహించిన అనంతరం కుక్కలను ఈ ప్రాంతంలో విడిచి వెళ్లడంతో గ్రామంలోని చిన్నపిల్లలపై సమీపంలో గల గొర్రెల, మేకల మందలపై, చిన్నారులపై దాడిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదినేని ఉపేందర్, రాపాక కృష్ణ, గజ్జి నరేష్, తోటకూర వెంకటేష్, నాగపురి కృష్ణ, రంగ నారాయణ, బిచ్చల కొండలు, నాయిని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు సేవలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :**ఖాతాదారులకు ఉత్తమ సేవలతో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు సేవలు విస్తరిస్తూ కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిబ్బందికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన భువనగిరి పట్టణంలో నూతనంగా ప్రారంబించిన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 15వ శాఖ ప్రారంబోత్సవంలో పాల్గొన్న ఆయన బ్యాంకుకు అభివృద్ధిలో ఖాతాదారులే ప్రధాన భూమిక అన్ని రకాలుగా మెరుగైన సేవలు అందిస్తే బ్యాంకు పట్ల విశ్వసనీయత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాం కు చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్స్ ఏలే హరిశంకర్, సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ, సీనియర్ బ్యాంక్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** జిల్లాలోని ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్ పాటించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కస్తూరి పాండు అన్నారు. భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై జిఎస్టి పెంచినందున ఫ్లెక్సీ మెటీరియల్, ఫ్లెక్సీ కలర్స్, ముడి సరుకులు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగయన్నారు. ఈ కారణంగా జిల్లాలోని మొత్తం ఫ్లెక్సీ షాపులు బుధవారం, గురువారం 2 రెండు రోజులు బంద్ నిర్వహిస్థారన్నారు. గౌరవ అధ్యక్షులు కృష్ణ ఆనంద్ మోహన్ (టప్పు), జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీకాంత్, మద్దూరి శ్రీకాంత్, కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గోపి కరుణాకర్, తాడూరి భాస్కర్, కటకం చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## కబడ్డీ బాలికల విభాగంలో నందు ఎంపిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. వలిగొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిగిల్ల నందు నిన్న నిర్వహించిన అండర్ 14కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్నా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం తలారి హెన్నాను, ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళిలను అభినందించారు.

## పెన్షన్లు వెంటనే పెంచాలి

ప్రజాపక్షం/గుండాల; ఎన్నికల హామీ మేరకు పెన్షన్లను వెంటనే పెంచాలని కోరుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌దాస్ యాదగిరి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ. 4000ల నుండి రూ. 6000లకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బిడి, గీత, నేత కార్మికులకు రూ. 2000వేల నుండి రూ. 4000లకు పెన్షన్లు వెంటనే పెంచి వారికి అందించాలని అన్నారు. సింగారం రమేష్, మధు, ఎల్లయ్య, అన్ని గ్రామాల వికలాంగులు, వృద్దులు, వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన ఏఐటీయూసీ గ్రామశాఖ అధ్యక్షుడు చిలకల సైదులు సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు గ్రామానికి చేరుకోని సైదులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించిన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిలకల సైదులు కార్మికులకు ఎలాంటి చన్న అవసరం వచ్చినా ముందుండి సమస్యను పరిష్కరించేవారని అన్నారు. ఆయన మృతి సంఘానికి, కార్మికులకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట నక్క మట్టయ్య, పల్లపు నాగరాజు, నగేష్, వెంకన్న, అచ్చాలు, వెంకయ్య, జానయ్య, లింగయ్య, వెంకటయ్య, శేఖర్, మధు, నరేష్, ప్రశాంత్, ప్రతాప్, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హన్యానాయక్‌కు గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అనాథ పిల్లలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, యాచకులుతోపాటు విద్యా, వైద్య రంగాలకు విశిష్ట సేవలతోపాటు రక్తదానం, అన్నదానం వంటి అనే సేవలు అందిస్తున్నందుకుగాను సంఘ సంస్కర్తగా పేరు ప్రఖ్యాతలు పొందిన మిర్యాలగూడకు చెందిన ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ ఈనెల 13న థాయ్‌లాండ్‌లోని సిలోంలో హాలిడే ఇన్ హోటల్‌లో అంతర్జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తించి గ్లోబల్ ఎక్సలెన్స్ సంస్థ తనకు అవార్డును, సర్టిఫికెట్‌ను అందించడం సంతోషంగా ఉందన్నారు. తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేస్తానన్నారు. అవార్డులు తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. అవార్డును అందుకున్న హన్యానాయక్‌కు విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న వి ద్యావ్యతిరేక విధానాల వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫీజు రియంబర్స్‌మెంట్ అందక ఎన్నో కళాశాలలు అప్పులపాలై మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడకుండా వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేనట్లయితే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, జక్కా నాగేశ్వర్‌రావు, గంగాధర్, రవి, నరేష్, పృధ్వీ, ఉపేందర్ పాల్గొన్నారు.

## 15రోజుల పాటు కార్యక్రమాలు

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల కేంద్రంలోని పోలేపల్లి స్టేజీ వద్ద గల బిజెపి కార్యాలయంలో సోమవారం బిజెపి మండల కార్యశాలను బిజెపి మండల అధ్యక్షులు గుంటోజు వినదాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పాత్లావత్ అంజీనాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన నుండి అక్టోబర్ 02 మహాత్మాగాంధీ జన్మదిన వరకు జాతీయ పార్టీ నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా 15 రోజులు మహోనీయుల జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిభిరాలు, మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ లాంటి సేవా కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు వెంకట్, సేవాపక్షం మండల కన్వీనర్ శ్రీశైలం, శివ, శ్రీను, సంతోష్‌రెడ్డి, ఆంజనేయులు, మురళీకృష్ణ, శివ, కొండల్ తదితరులున్నారు.

## వసతి గృహాలను గాలికొదిలేశారు..

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న హాస్టల్స్ వార్డెన్లు, పట్టించుకోని అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కాస్మొటిక్, మెస్ చార్జీలు విడుదల చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి 4 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి కాస్మొటిక్, మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు. మోను సక్రమంగా పాటించని, విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

## 18న ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/దేవరకొండ:** 69వ ఎస్‌జిఎఫ్ దేవరకొండ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ అండ్ సెలక్షన్లు ఈనెల 18న జెడ్పి బాయ్స్ హై స్కూల్‌లో ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి మాత్రునాయక్ తెలిపారు. ఈ క్రీడల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల జట్లు పాల్గొననున్నాయని కన్వీనర్ జయమ్మతెలిపారు.

## తిరుపతయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



**ప్రజాపక్షం/హాలియా:** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బత్తుల తిరుపతయ్య కుటుంబాన్ని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పరామర్శించారు. సోమవారం హాలియాలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో తిరుపతయ్య దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు. హాలియా చెందిన టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి రద్దుతో అన్ని వర్గాలకు మేలు




**ప్రజాపక్షం/కోదాడ:** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫి) పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్‌పై ప్రభుత్వం జిఎస్‌టి రద్దు చేసిందని ఆ సంఘం కోదాడ అధ్యక్షులు కంజుల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వం ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ రద్దు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బ్రాంచ్ మేనేజర్ రమేష్‌రెడ్డి, ఏజెంట్లతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము సంఘం పక్షాన ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ నుండి గల్లీ వరకు జిఎస్‌టి రద్దుకై రాజీలేని పోరాటాలు చేశామని ఈ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రటరీ కోప్పోజు సూర్యనారాయణ, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సోందుమియా, మేనేజర్ రమేష్‌రెడ్డి, రాము, సైదులు, కన్నయ్య, శంకర్, కంబాల శ్రీనివాస్, సైదిరెడ్డి, బొడ్ల మదన్‌మోహన్‌రావు, గురుమూర్తి, అహ్మద్‌అలీ, కదారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల వివరాలు నమోదు చేసుకోండి

వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** అల్లంపూర్ నియోజకవర్గంలోని వానకాలం పంటల నమోదు వివరాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అల్లంపూర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. సోమవారం పంటల నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామపంచాయతీ రైతు వేదిక కేంద్రాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు 2250 ఎకరాలు మాత్రం నమోదు చేసినట్లు నవంబర్ 15 నాటికి పూర్తిస్థాయిలో నమోదు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. వానకాలం సాగు చేసిన పంటల వివరాలు మండలంలోని 14 గ్రామపంచాయతీలలో 13080 ఎకరాలే సాగులో ఉన్నట్లు, వారు తెలిపారు. పత్తి 2130 ఎకరాలు మొక్కజొన్న 8500 కంది 1120 , వరి 63 ఉల్లిగడ్డ 570 మిర్చి 40 ఎకరాలు ఎండుమిర్చి 80 ఎకరాలు పొగాకు 150 ఎకరాలు మొత్తం , సాగు చేసిన విస్తీర్ణము 13 వేల పైగా ఎకరాలు సాగినట్లు, పంటల వివరాలు నమోదు చేసేందుకు మండల విస్తరణ అధికారులు గ్రామాలలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్ తో వెళ్లి నమోదు చేసుకోవాలని కోరారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట షీ టీమ్ ఎస్ఐ నీలిమ కోరారు. సోమవారం మండల పరిధిలోని ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్, మాదక ద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. మాదక ద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. పోలీసు ప్రజాభరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదువాలని తల్లి దండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు బానిసలు కావద్దన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావము, సోషల్‌మీడియా ప్రభావము, రోడ్డు ప్రమాదాలు తదితర సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట రూరల్ 2 ఎస్ఐ వెంకటరాములు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పి సైదులు, బి రమేష్, రవికుమార్, ఇంచార్జి ప్రిన్సిపల్ అశోక్, మానవ అక్రమ రవాణా కార్యక్రమం హెచ్‌సి సాగర్, షీటీం హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

# పింఛన్లు పెంచాలని ఆందోళన

**ప్రజాపక్షం/సూర్యాపేట (చివ్వెంల) :** వికలాంగులు, వృద్ధులు, చేయూత ఫించన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం పెంచాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం చివ్వెంల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.వికలాంగులకురూ.6వేలు,వృద్ధులకు, చేయూత ఫించన్‌దారులకు రూ.4వేలు ఇచ్చి హామిని నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్త తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా తహశీల్దార్ కార్యాలయాన్ని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ముట్టడించినట్లు వివరించారు. కండరాల క్షీణ సంఖ్యల వారికి రూ.15వేలు ఫించన్ ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున రహదారి దిగ్బంధం, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఎంఎస్‌పి మండల అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్‌మాదిగ, చెరుకుపల్లి సతీష్, మొండికత్తి మనోజ్, ఈదయ్య, వల్లాస్ శివ, కలకొండ రమేష్, తిప్పర్తి మైసయ్య, షేక్ సైదులు, మొక్క పాపులు, ఖాసీంబీ, నిజాముద్దీన్, రేణుక, నాగమ్మ, నజీర్ పాల్గొన్నారు.

## నేడు చింతలపాలెంలో సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నేడు చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చింతలపాలెం గ్రామవాసి ఐన ఎర్రజెండా ముద్దుబిడ్డ, నిరుపేదల పెన్నిధి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సిపిఐ సీనియర్ నాయకులు కామ్రెడ్ ఉస్తేల వీరారెడ్డి రాములమ్మకు విప్లవ జోహార్లు, ఐదవ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఐ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## పెన్షన్ల పెంపు కోసం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** పెన్షన్లను వెంటనే పెంచాలని కోరుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుళ్ళ ఎల్లయ్య మాదిగ, విహెచ్‌పిఎస్ కొండమల్లేపల్లి మండల ఇంచార్జీ అందుగుల శ్రీను ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లను రూ. 4000 నుండి రూ. 6000లకు, వితంతువులు, నేత, గీత, బిడి కార్మికులకు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ. 2000వేల నుండి రూ. 4000లకు పెంచాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణత కలిగిన వారికి రూ. 15వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్లను కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల గ్రామశాఖ అధ్యక్షుడు వస్కుల శ్రీను, వస్కుల యాదయ్య, కొండమల్లేపల్లి పట్టణ అధ్యక్షుడు వస్కుల ఇద్దయ్య, జానయ్య, బాలకృష్ణ, అజయ్, శ్రీను, అంజయ్య, వెంకటయ్య, వివిధ గ్రామాల వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చాటిన శిరీష



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు జి. శిరీష యోగ పవర్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఉద్యోగ నిర్వహణలో ఒత్తిళ్ళను అధిగమించాలంటే వ్యాయామం, ఆటలు దినచర్యగా ఉండాలన్న ఉద్దేశ్యంతో సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగిందని, తాజా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఆర్టిస్టిక్ యోగా విభాగంలో పది యోగాసనాలు, 80కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

## యూరియా పక్కదారి పట్టలేదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎమ్మెల్యే గన్‌మెన్ లారీ యూరియా లోడ్‌ను పక్కదారి పట్టించినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, యూరియాను రైతులకు పంపిణి చేశామని ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత నెల 28న మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ఉన్న నాగార్జున జిల్లా సహకార కేంద్రంలో లారీ లోడ్ యూరియా అలాట్ అయిందని, ఆ యూరియా ఆ సొసైటీ పరిధిలోని రైతులకు అందించామన్నారు. మండలానికి కేటాయించిన యూరియా సక్రమంగానే రైతులకు అందించామన్నారు. మాడ్గులపల్లి మండలంలో 44వేల ఎకరాల్లో పంట సాగు చేసినట్లు, 9 సొసైటీలు ఉన్నాయని, ఇప్పటికే 69.93 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేశామన్నారు. ఏవోలు శివరాంకుమార్, కిషోర్‌నాయక్, రుషేంద్రమణి, సరితలున్నారు.

## పెన్షన్‌లు పెరిగేంత వరకు పోరాటం

**ప్రజాపక్షం/మర్రిగూడ:**వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్‌లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హెచ్చరించారు.మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. ఈసందర్భంగా నరేష్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు, రూ 6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతోపాటు, గీత, నేత, బీడీ కార్మిక పెన్షన్ దారులకు రూ 4వేలు కండరాల క్షీణత, కలిగిన వారికి,15వందలు రూపాయలు అలాగే పెన్షన్ కోసము దరఖాస్తు పెట్టుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయమని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరము తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్‌పిఎస్‌జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ మాదిగ, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు, మేతరి రాములు, ఉపాధ్యక్షులు మునుకుంట్ల రమేష్ , మహిళ అధ్యక్షులు పోలే కావేరి, యాచారం శివకుమార్,ఎడ్ల జంగయ్య,పెంటయ్య,సత్తయ్య,నిర్మల,యాదమ్మ, పర్వతాలు, నాగలక్ష్మి, వెంకటయ్య, పెద్దయ్య, మారయ్య, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు శిక్షణ

**ప్రజాపక్షం/మర్రిగూడ:**చింతపల్లి,నాంపల్లి, మర్రిగూడ, మండలాల అంగన్వాడి టీచర్లకు మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో మూడు రోజులపాటు పోషణ్ బి, పడాయి బి, శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సక్కుబాయి సోమవారం ప్రారంభించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు యశోద, పార్వతి, శ్రీలత, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్స్ పెంచాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఆసరా పెన్షన్ దారులకు రూ.6 వేలు. చేయూత పెన్షన్ దారులకు రూ.4వేలు పెంచాలని సోమవారం తహసిల్దార్ హేమలతకు వినతి పత్రం అందించారు.వికలాంగులహక్కులపోరాటసమితి జిల్లా నాయకులు పుట్టల నగేష్,పాల్వాయి సుధాకర్ మాట్లాడుతూ వికలాంగులకు వితంతువులకు ఇతర పెన్షన్ దారులకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్న పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్ని తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్నామన్నారు. వెంకన్న వైకుంఠ చారి, పుట్టల సందీప్ మాదిగ, సైదులు, వీరస్వామి, సుజాత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ స్పందనకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** మహాత్మగాంధీ విశ్వ విద్యాలయం 4వ స్నాతకోత్సవంలో తెలంగాణ ఎం జి యు నాల్గవ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా మాస్టర్ అఫ్ సోషల్ వర్క్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దీపకుంట గ్రామానికి చెందిన గూడూరు స్పందన సన్నితుల సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్స్ మానుపాటి బిక్షమయ్య, సుజాత,వీసం నాగరాజు,పూర్ణ తదితరులు ఉన్నారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్ల గడువు పెంపు

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** తెలంగాణ ఓపెన్ స్కూల్లో 10వ తరగతి ఇంటర్మీడియట్లో అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వం ఈనెల18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆగమోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏలేటి వినోద్ కుమార్ సహాయ కోఆర్డినేటర్ నిమ్మనగోటి జనార్ధన్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి అడ్మిషన్ కోసం,రికార్డు షీట్,ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. పూర్తి వివరాలకు సంప్రదించాలని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ మాతృమూర్తి తిరునగరు మల్లేశ్వరి ఇటీవల మృతిచెందారు. సోమవారం పట్టణంలోని వారి నివాసానికి ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు వెళ్లి మల్లేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భార్గవ్‌ను పరామర్శించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దండ భాస్కర్ ఇంటికి వారు చేరుకొని భాస్కర్ దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. భాస్కర్ పిల్లలకు తాము ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని వారు హామి ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అదేవధంగా దండ భాస్కర్ దశదిన కర్మను పట్టణంలోని షాబు నగర్ ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థలు వెళ్లి భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ధనావత్ చిట్టిబాబునాయక్, ధనావత్ బాలాజీనాయక్, ఆంగోతు హాతీరాంనాయక్ తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవ అలవాటు చేసుకోవాలి

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నాలుగు యూనిట్ల ఎన్ఎస్ఎస్ ల ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని సోమవారం నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో సామాజిక సేవ అలవాటు చేసుకోవాలని, క్యాంప్ నిర్వహిస్తున్న గ్రామము లో చెట్లు నాటడం యొక్క ప్రాధాన్యతను, స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువ నమోదు కావడానికి కారణాలను తెలుసుకోవాలని సూచించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఈ గ్రామంలోని సమస్యల పట్ల అవగాహన చేసుకొని వాటి పరిష్కార దిశగా విద్యార్థినిలు పనిచేసి ఈ ఏడు రోజుల క్యాంపు దిగ్విజయం చేయాలని కోరారు. డాక్టర్ గన్ శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు ఈ క్యాంపు తమ జీవితంలో మరిచిపోలేని అనుభవం కావాలని, ఎన్ని కష్టాలు ఉన్నా కూడా జీవితంలో వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి పుష్పలత, డాక్టర్ ఏ వసంత, చైతన్య సుధా, డాక్టర్ ఏ దయా నంద్ చందనపల్లి ఎంపీయుపిఎస్ హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, కళాశాల లైబ్రరియన్ రాజారామ్, అధ్యాపకులు రామ్ రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లతో సమస్యలు తీరవు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్ హోదాలో విచ్చేస్తున్నటువంటి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు యూనివర్సిటీ లో నెలకొన్న విద్యార్థుల సమస్యల పై వినతి పత్రం సమర్పిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో యూనివర్సిటీ వీసి, రిజిస్ట్రార్ లు అక్రమంగా అరెస్ట్ చేయించి బందించారాని బిఆర్ఎస్‌వి నాయకుడు వాడపల్లి నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, యూనివర్సిటీ చాన్సలర్ ను కలిసేటటువంటి అర్హత మాకు లేదా అని ప్రశ్నించారు...? విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులతో అదేవిధంగా హాస్టల్ ఫీజులు కట్టాలని కోర్స్ ఫీజులు కట్టాలని వీసి రిజిస్టర్ సర్క్యులర్లు జారీ చేయడంతో,ఈ అంశంపై కలుస్తామన్న భయంతో విద్యార్థులగొంతు నొక్కే ప్రయత్నం చేశారన్నారు.విశ్వవిద్యాలయంలో జరుగుతున్నటువంటి ఉద్యోగ నియామకాలపై అదేవిధంగా నాన్ టీచింగ్ పోస్టు తెలవకుండా అమ్ముకుంటున్నారని చదువుకున్న నిరుద్యోగుల నెత్తుటి కన్నీళ్లపై ఏర్పడేటువంటి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని వాపోయారు.

## జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులు ఎత్తేయండి



**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని చండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా టీన్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివ రావు పై ఖమ్మం పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చండూరు మండల కేంద్రంలో వివిధ జర్నలిస్టు సంఘాల జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో,నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో ఉన్న సమస్యలను మరియు తప్పు ఒప్పులను వెలికితీస్తున్న జర్నలిస్టులను ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఒకవైపు రైతులను ప్రజలను సమస్యల గురించి ప్రశ్నిస్తే ఇంకొక వైపు ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్గా ఉన్నటువంటి మీడియా జర్నలిస్టులను కేసులు పెట్టి గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదని, ఇలాంటి అక్రమ కేసులకు జర్నలిస్టులు భయపడతారని అనుకోవడం ప్రభుత్వం అవివేకం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు చండూరు మండలం ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.


## కళాశాలల నిరవధిక బంద్ వాయిదా

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ :**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుండి నిరవధికంగా బంద్ చేయడానికి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తీసుకున్న నిర్ణయాన్ని సోమవారం మహత్మ గాంధీ యూనివర్శిటీ పరిధిలోని అనుభంద డిగ్రీ, పిజి కళాశాల యాజమాన్యాలు వాయిదా వేసుకున్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్‌కి తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు మారం నాగేందర్‌రెడ్డి, హనుమంతు యాదవ్ మాట్లాడారు.అసోసియేషన్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సుభాష్‌రెడ్డి, భాస్కర్‌రావు, రామ్మోహన్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## నల్లగొండలో ఘనంగా ఇంజనీరింగ్ డే వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ రంగంలో ఎనలేని కృషి చేశారని ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఇంజనీరింగ్ సూపర్డెంట్ రామ చంద్రారెడ్డి సూచించారు. సోమవారం ఇంజనీరింగ్ డే ని పురస్కరించుకొని భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని జిల్లా ఇంజనీరింగ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు ఇంజనీర్స్ ని పూలమాలలతో సత్కరించి మేమంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీరింగ్ డేను నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందని ప్రతి ఇంజనీరు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆయన ఇంజనీరింగ్ లో ఏ నలేని కృషి చేశారని ఇప్పటి యంగ్ ఇంజనీర్స్ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు నూతన టెక్నాలజీతో ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఎవరికి భయపడొద్దని సీనియర్ ఇంజనీరింగ్ సలహాలు తీసుకోవాలి నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈలు శ్యాంసుందర్, కేశవులు, దీపక్, రఘుపతి, కోటిరెడ్డి, ఎస్ ఎల్ నరసింహారెడ్డి, నాగేశ్వరరావు ఉన్నారు.

## తిరుపతయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియాకు చెందిన ప్రముఖ వ్యాపారి బత్తుల తిరుపతయ్య కుటుంబాన్ని ఎంపీ రఘువీర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బత్తుల తిరుపతయ్య దశదినకర్మలను సోమవారం హాలియాలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, గౌని రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి సహాయం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:**పీఏ పల్లి మండలంలోని అంగడిపేట గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ విద్యార్థిని దండుగుల కళ్యాణికి మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసింది.కళ్యాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతుంది.గత రెండు నెలల క్రితం సాగర్ రహదారిపై తన తండ్రితో వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.దాంతో తండ్రి అక్కడికక్కడే మృతి చెందగ కళ్యాణికి రెండు కాళ్లకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రిపాలయ్యింది.అంతేకాకుండా ఆర్థికపరంగా ఇబ్బందులను సైతం ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడడంతో చదును మధ్యలోనే ఆపివేయలసిన పరిస్థితి ఏర్పడింది.దాంతో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సహకారం కోరాటంతో వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్వేష్, నరేష్, సాయి, కృష్ణ, వెంకటేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక యూరియా బస్తా కోసం పడిగాపులు

## బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ లక్ష్మీ పతి రాథోడ్

**ప్రజాపక్షం/దేవరకొండ:** ప్రజా పాలనలో రైతులు యూరియా కోసం అరిగోస పడుతున్నారని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ లక్ష్మీ పతి రాథోడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఒక్క బస్తా యూరియా కోసం చెప్పులు, పట్టాపాస్ పుస్తకాలు లైన్లో పెట్టి గంటల తరబడి నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం సమస్య పరిష్కరించకుండా నెలల తరబడి యూరియా కొరత సృష్టిస్తుందని అన్నరు. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ప్రభుత్వంలో చలనం లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని పిఏసిఎస్ కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రిమ్ బవళ్లు తిండి నిద్రాహారాలు మాని రైతులు పడిగాపులు కాసినా యూరియా దొరకని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ ఎప్పుడో అన్న మాటనే నిజమైందని ఇప్పుడు రైతులు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నరని అన్నారు. ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారిందని ఆయన అన్నారు. రెండు లక్షల రుణమాపీ అని అది పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేశారని, 15వేల రైతు భరోసా అని చెప్పి రైతు బంధు ఎగ్గొట్టారని, వడ్లకు 500 బోనస్ అని దాని ఊసే లేదని, వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని రోజుకు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో నెట్టి అధికారంలోకి రావడం జరిగిందని, వచ్చాక ప్రజలను రైతులను మోసం చేస్తూనే ఉన్నారని లక్ష్మీ పతి రాథోడ్ ఎద్దేవా చేశారు.

## పరామర్శ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సిపిఐ నాయకులు ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ తండ్రి సామల బాలయ్య (74) అనారోగ్యంతో ఈ నెల 7న మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రగతినగర్‌లోని శోభన్ బాబు ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, గనబోయిన వెంకటేష్, ఏమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గుర్రాల శీను, బిసుకుంట్ల సత్యనారాయణ, ఉపేందర్ చారి, మంద బాబు, ఖలీల్, గుర్రాల శీను, బెండ శ్రీకాంత్, లయిక్ అహ్మద్, సలావుద్దీన్, జియా, రాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి విద్యార్థినికి అభినందన

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. వలిగొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిగిల్ల నందు నిన్న నిర్వహించిన అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్నా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం తలారి హెన్నాను, ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళిలను అభినందించారు. అదే విధంగా మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలని ఆశీర్వదించారు.

## అన్ని చౌరస్థాలను సుందరీకరిస్తాం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలో అన్ని చౌరస్థాల సుందరీకరణగా తీర్చిదిద్దుతాం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి అభివృద్ధిపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్లు వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు 7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.76 లక్షలు మంజూరు అయ్యాయి త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలియజేసారు.అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్, నేషనల్ హైవేడిఈ,ఏఈ,ఇతరఅధికారులుపాల్గోన్నారు.

## 'హిందీ' దేశ సమైక్యతకు వారధిగా నిలుస్తుంది



**ప్రజా పక్షం/నల్లగొండ (నకిరేకల్) :** జాతీయ హిందీ దినోత్సవం తాటికల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాటికల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్, హిందీ ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెం కన్న మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతుల సంగమమని, మనదేశంలో సుమారు రెండువేలకు పైగా భాషలు మాట్లాడే ప్రజలు నివ సిస్తున్న ఈ దేశాన్ని ఏకతాటిపై నిలబెట్టే భాష హిందీ భాష అన్నారు. భారతదేశపు అధికార భాష హిందీ దేశ సమైక్యతకువారధిగా నిలుస్తుంది అన్నా రు. 1949 సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగ సభ హిందీని జాతీయ అధికార భాషగా గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. హిందీ భాష ఔన్నత్యాన్ని ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు హిందీ భాషలో క్విజ్ మరియు వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానంచేశారు. హిందీ ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్ననుసన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్తరాములు,నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకలజానయ్య,చంద్రకళ,పద్మ పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో పనులపై సామాజిక తనిఖీ

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మహాత్మా గాంధీ జాతీయసామాజిక తనిఖీలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ప్రజా వేదికలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 4 వ విడత సామాజిక తనిఖీ2004ఏప్రిల్ నుండి 2025 మార్చి, 31 వరకు సంవత్సర కాలం లో 265 పనులకు గాను కూలీలవేతనం గా 3,81,09,879 రూపాయలు, సామాగ్రి కి గాను 970293 మొత్తం కలిపి 3,90,80,172 రూపాయలు,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి 72 పనులకు గాను 3,46,87,348 రూపాయలు ఖర్చు చేసిన పనులకు సామాజిక తనిఖీ మండల పరిధిలోని గ్రామాలలో తనిఖీ నిర్వహించి వచ్చిన అంశాలపై ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో సంబంధిత బాధ్యులకు 7000 రూపాయలను జరిమానా వేయడం జరిగినది. అదేవిధంగా గ్రామస్థాయిలో ఉన్నటువంటి అన్ని రకాల రిజిస్టర్లను పూర్తిస్థాయిలో అప్డేట్ చేసి ఉంచాలని జిల్లా అడిషనల్ ఆర్‌డిఓ తెలియజేసి, విధుల పట్ల ఏ స్థాయి అధికారి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. కార్యక్రమానికి ప్రొసిడింగ్ ఆఫీసర్ గా అడిషనల్ డిఆర్‌డిఓ నవీన్ కుమార్,జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ చకిలం వేణుగోపాల్ రావు,ఫసియోద్దిన్,ఎంపీడీఓ సంగీత, ఏపీవో నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఆర్‌పి చెన్న కేశవులు,ఈసీ బాలు నాయక్, టిఏ లు యాదగిరి,శ్రీను, సత్యనారాయణ,శోభ, సౌజన్య,సిఓ హరీష్, పంచాయతీ కార్యదర్శులు కాశీమ్, సతీష్, నాగేందర్, ఇశ్రత్, ఎఫ్ఎ లు రాజేశ్వరి,సాలయ్య, శ్రీనివాస్ రెడ్డి,సైదులు, రవీందర్,సుకన్య,డిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

## బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని భువనగిరి డీసీపీ అక్షాంశ్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠ శాలలో నీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక లక్ష ఇరవై వేల రూపాయల విలువైన వైట్ యూనిఫామ్స్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి భువనగిరి డిసిపి అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ట్రస్ట్ ఆ ధ్వర్యంలో డీసీపీ అక్షాంశ్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ, మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ ట్రస్ట్ చైర్మన్ పి.మోహన్‌రావు, టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి ఉన్నారు.

## వడాయిగూడెం దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలోని మండలంలోని వడాయిగూడెం గ్రామంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సమావేశంను వ్యవస్థాపకులు నీల ఓం ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా బబ్బూరి శంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షునిగా చుక్కల శంకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీగా శెట్టి శ్రీకాంత్ యాదవ్, ముఖ్య సలాహదారులుగా బండారి స్వామి శెట్టి, అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా నీల అంజనేయులు తిరుపతి, కోశాధికారిగా నోముల శ్రీశైలం, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్‌గా ఏశబోయిన శ్రీశైలం, కోట కిష్టయ్య, బబ్బురి సాగర్, పబ్బల రమేష్, గొట్టేటి యాదగిరి, కార్యదర్శిగా కోట ఉపేందర్, సహకార్యదర్శి శెట్టి, వంశీలను నియమించడం జరిగింది.

## 17 నుండి సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇటిక్యాల జాన్ రెడ్డి అన్నారు.సోమవారం బిజెపి సేవా పక్షం మండల కార్యశాల సమావేశంను నిర్వహించారు. సమావేశంలో అయన మాట్లడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం మొదటి సేవా కార్యక్రమం రక్తదాన శిబిరాన్ని, రెండవది స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమం, దివ్యాంగులను సన్మానించడం, చివరిగా అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మ కంటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, దారమూల నాగరాజు, రాజవరపు గురుస్వామి, పల్నాటి రామ్ రెడ్డి,బాల్నే కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోలగట్ల సంతు రెడ్డి, బూత్ అధ్యక్షులు ఎర్రమాద సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో మునిగి ఓ వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** గేదెలను మేపేందుకు వెళ్లి కృష్ణానదిలో మునిగి ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చింతలపాలెం మండల పరిధిలోని చింత్రియాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింత్రియాల గ్రామానికి చెందిన బడుగుల సైదమ్మ (54) ఆదివారం గేదెలను మేపడం కోసం కృష్ణానది వద్ద ఉన్నటువంటి తన వ్యవసాయ భూమిలో వెళ్లింది. సాయంత్రం సమయంలో గేదెలో నీటిలోకి వెళ్లగా వాటిని తొలుకరావడం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడిపోవడంతో ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. మృతురాలు కుమారుడు గోపిరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.వెంకయ్య తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** నిరుపేద కుటుంబాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల నిమ్మనగోటి సోమమ్మ, నిమ్మనగోటి వెంకన్న, ఆలకుంట్ల సంతోష, పంతం విజయ్, దేవరకొండ మారయ్య ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు త్వరగా ఇండ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సహాయం పొందాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్‌అలీ, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్‌రెడ్డి, రావుల రాంబాబు, పందిరి మల్లేష్, కురెళ్ళి శరభాచారి, సిద్దిక్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నేడు సూర్యాపేట 1వ పట్టణంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్ములు తొలగించుట కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సూర్యాపేట టౌన్ 1 ఏఇ ఆర్ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస కాలనీ, డి మార్ట్ వెనుక, రాజారాం కాలేజీ దగ్గర, 60 ఫీట్ల రోడ్డు, ఏపూర్ బస్టాండ్ దగ్గర, ఎల్ఐసి ఆఫీస్ దగ్గర, రామలింగేశ్వర థియేటర్ దగ్గర, మధు ట్రావెల్స్, వాణిజ్య భవన్, పాత నవత ట్రాన్‌పోర్ట్ పరిధిలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విద్యారంగంలో సమూల మార్పులు

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్:** వి ద్యారంగంలో సమూల మార్పులకు ప్ర భుత్వం కృషి చేస్తుందని కో దాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మం డల పరిధిలోని గుడిబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.20లక్షలతో డిఎంఎఫ్‌టి నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. మండల విద్యాధికారి సలీంషరీఫ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులుతుమాటి వరప్రసాద్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# నైజాం నవాబును గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులది

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శమని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన శనివారం సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో దివంగత కొర్సా జోగయ్య, పెంటమ్మల స్థూపం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జెండా ఆవిష్కరించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో జమ్ముల మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి ,బద్దం ఎల్లారెడ్డి, ముద్దమ యుద్ధం లాంటి ఎందరో మహనీయులు ఆనాటి నైజాంను గద్దె దించటానికి సాగించిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణలో సామాన్య ప్రజలను సైతం సాయుదులుగా చేసి, బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజల చేత, బందూకులు చేత పట్టించిందన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య ,బందగి లాంటి సామాన్య ప్రజలను సైతం అసమాన్యులుగా మార్చి సాగించిన విరోచిత పోరాటం ఎన్నటికీ మరువజాలదని, అట్టి పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, దండు ఆది నారాయణ, పూర్ణ చంద్ర రావు, సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ , పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రంజాన్ బి, సిపిఐ మండల కమిటీ సభ్యులు కొర్సా వెంకటమ్మ , టౌన్ కమిటీ సభ్యులు ఎర్ర జల రాజశేఖర్, కోలేటి వెంకటేశ్వర్లు, మోహన్, మాధవి, చెరుకుపల్లి శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య, తాటి రాజు, యువజన సమాఖ్య కన్వీనర్ ఎస్ కే హమీద్, లక్ష్మమ్మ , రమణ, రాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతమైంది సాయుధ పోరాట చరిత్ర



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తూ ఎంతో మహోన్నతమైందని, దీని స్ఫూర్తితో దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని మడుపల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు ఊట్ల సాంబయ్య, యల్లమద్ది వెంకయ్య స్మారక స్థూపాల వద్ద జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ జమీందారీ, దోపిడి, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని, ఇలాంటి మహోత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసే ప్రయత్నాలు చేస్తుందని, ఈ పోరాటంలో బిజిపి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంటి సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా కార్మిక హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, ఆనాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యత అని అన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేకపోకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశ్‌రావు, పంగా శేషగిరిరావు, జల్లా బ్రహ్మం, తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగకృష్ణ, నర్సింహారావు, ఊట్ల రామకృష్ణ, పున్నవెల్లి అప్పారావు, యల్లమద్ది రాములు, కొండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల అండగా ఉంటామని హామీ ఇచ్చారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కందుకూరు, భరణి పాడు గ్రామాలలో పంట పొలాలను ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఎమ్మెల్యే దంపతుల దృష్టికి తీసుకెళ్ళారు.వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీకి చెందిన 2782 వరి విత్తనాలను కందుకూరు, భరణి పాడు గ్రామాలలోని రైతులం కొనుగోలు చేసి సుమారు 3,000 ఎకరాలలో సాగు చేశామని, 140 రోజులకు కాపుకు రావాల్సిన వరి, 70 రోజులకే ఈనటం మొదలయ్యిందని, ఈ విత్తనాలతో పూర్తిగా మోసపొయ్యామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం రైతులతో కలిసి కందుకూరు, భరణి పాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రైతులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి వ్యవసాయ ఏడి,ఏఈఓ, తహశీల్దార్, మండల పరిషత్ అధికారుల నుండి పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, ఫైజుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, నాని, కందుకూరు, భరిణి పాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పాలనాధికారుల బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దృఢ సంకల్పంతో ఎప్పటి నుంచో రైతుల వివాదాల్లో ఉన్న భూములను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం ధరణి పేరుతో తీసుకువచ్చిన భూ సమస్యల పరిష్కారం రైతులకు న్యాయం జరగటం లేదనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రరెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రైతుల శాశ్వత భూ సమస్యల పరిష్కారం కోసం వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన రికార్డులను పరిశీలించిన అనంతరం రాష్ట్రంలో భూభారతి పేరుతో తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం అవుతున్నాయి. దానిలో భాగంగానే గత ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను రద్దు చేయగా మళ్లీ భూభారతిలో సమస్యలు పరిష్కారం కావాలంటే వీఆర్వోలను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయంతో తిరుమలాయపాలెం మండలంలో 40 గ్రామపంచాయతీలగాను మొత్తం 21 రెవెన్యూ గ్రామ పంచాయతీల పరిధిలో 16మందిని పాలనాధికారులుగా నియమించగా సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో 15మంది బాధ్యతలు స్వీకరించారు. పాలనాధికారులు నిర్వహించాల్సిన విధులు గ్రామస్థాయిలో పారదర్శకంగా రెవెన్యూ పహాణీలు నమోదు, అన్ని రెవెన్యూ పరిధిలోని అసైన్డ్ భూములు వక్ఫ్‌బోర్డు భూములు, దేవాదాయ శాఖ భూములు వంటి ఎలాంటి ప్రభుత్వ భూములు ఉన్న వాటిని భూ రికార్డుల్లో పొందపర్చటం, గత ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టుల కోసం కాల్వల్లో చెరువుల్లో కుంటుల్లో నీటి వనరుల కింద భూ సంరక్షణ భూముల రికార్డులను అన్యాక్రాంతం కాకుండా భూ రికార్డు నమోదు చేయటం తదితతర వివరాలను పారదర్శకంగా పొందుపర్చాలని తహశీల్దార్ లూధర్ విల్సన్ పలు సూచనలు ఇచ్చారు.

# భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే సాయుధ పోరాటం



**ప్రజాపక్షం/బోనకల్:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని ఆళ్లపాడు గ్రామంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బుంగ తిరుపయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ముగింపు సభను ఈ నెల 16న బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ముగింపు సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ ముగింపు సభకు సిపిఐ శ్రేణులు, ఆయా శాఖ కార్యదర్శులు, బాధ్యులు పెద్ద ఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, బుంగ నరసింహ, బుంగ వెంకన్న, బుంగ గోపి, మందడపు మౌళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రిక్రూటర్ పోస్టులకు పిజి కళాశాల విద్యార్థుల ఎంపిక




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా కేంద్రంలోని ఐటి హబ్‌లోని టెక్‌స్కై కంపెనీలో రిక్రూటర్ పోస్టులకు స్థానిక కాకతీయ యూనివర్సిటీ పిజి కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా॥ చేకూరి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలకు తమ కళాశాలలో ఎంబిఏ, ఎంకాం, ఎంఏ ఇంగ్లీష్ చదువుకున్న విద్యార్థులు హాజరు కాగా సదరు పోస్టులకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఇంగ్లీష్ విభాగం నుంచి విద్యార్థిని వల్లూరి సారిక, ఎంకాం నుంచి పంబుల అమూల్య, ఏంబిఏ విభాగం నుంచి షేక్ రుక్సానా, బింగి సాయికిరణ్ లు ఉన్నట్లు తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా॥ చేకూరి రవికుమార్‌తో పాటు ఎంకాం, ఇంగ్లీష్ విభాగాధిపతులు డా॥ టి. గోపి, జి. రమ, ప్లేస్‌మెంట్ అధికారిగా వ్యవహరించిన అధ్యాపకురాలు వనం లక్ష్మి హరిత పాల్గొని వారిని అభినందించారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని తోటి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. ఎంపికైన వారిని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని తూర్పులోకారం గ్రామ శివారులో సోమవారం పేకాటాడుతుండగా కల్లూరు ఎస్సై హరిత సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాలలో గంజాయి, పేకాట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సమాచారాన్ని అందించాలని అట్టి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ తమ సెల్ నెంబర్‌కు సమాచారాన్ని అందించాలని కోరారు. ఎలాంటి వారినైనా ఎవరినైనా ఎలాంటి రికమండేషన్ అయినా సహించేది లేదని ఎవరిని వదిలేది లేదని ఎస్సై హెచ్చరించారు.

# ఖమ్మంరూరల్ రెవెన్యూ కార్యాలయం ముట్టడి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండల రెవిన్యూ కార్యాలయాన్ని ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి, వీహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో వికాలాంగులతో కలిసి సోమవారం ముట్టడించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకం జనార్ధన్‌మాదిగ, చెరుకుపల్లి శ్రీనుమాదిగ, లక్ష్మయ్యమాదిగ, సురేష్‌మాదిగ, బొందయ్య మాదిగ, లింగమ్మమాదిగ, ముత్తమ్మమాదిగ, నర్సమ్మమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 54 ఆర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలసి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 41, జిల్లాపంచాయతీ 4 మున్సిపాలిటీ 3, రోడ్లు భవనాలు 2, జిల్లా శిశు సంక్షేమ, సర్వే ల్యాండ్, లీడ్ బ్యాంక్, హౌసింగ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పిడి విజయసింగ్ ఉన్నారు.